మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 34 శుక్రవారం 04 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

ఘనంగా సుమన్ టీవీ

## పదో వార్షికోత్సవ వేడుకలు



8లో..

# ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తారు



- సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్న
- సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపాటు
- దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోంది
- ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించిన సీఎం





మన గళం, చిత్తూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని నిలదీశారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపడ్డారు. కారు కిందపడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇవాళ(గురువారం) ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

2లో..

నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ



జపాన్‌లో వరుస

## భూకంపాలు

- జపాన్‌లోని టొకార దీవుల్లో ఆగని భూప్రకంపనలు
- రెండు వారాల వ్యవధిలో 900 సార్లు కంపించిన భూమి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: జపాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. టొకార దీవుల సమూహంలో గత రెండు వారాలుగా భూమి నిరంతరం కంపిస్తూనే ఉంది. జూన్ 21 నుంచి ఇప్పటివరకు అక్కడ ఏకంగా 900 సార్లు భూప్రకంపనలు నమోదవడంతో తీవ్ర ఆందోళన కలుగుతోంది. సగటున గంటకు మూడుసార్లకు పైగా భూమి కంపిస్తుండటంతో స్థానికులు భయంతో వణికిపో

2లో..

జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలపై

## అనుమానాలు ఉన్నాయి

- సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ శాతం పెరిగింది
- దీనిపై ఎంక్వైరీ చేయాలని డిమాండ్
- కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం



మన గళం, న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌ను వైసీపీ నేతల బృందం ఈరోజు (గురువారం) కలిసింది. ఈ సందర్భంగా వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం తమను ఆహ్వానించినట్లు తెలిపారు. ఓటర్ లిస్టు, పోలింగ్ సరళి తదితర అంశాలపై చర్చలు జరిగాయన్నారు. 2024 జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయని.. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల ఓట్లకు , వివి ప్యాట్‌లు పోల్చి చూడాలని చెప్పామని ఆయన తెలిపారు. ఈవీఎంలలో బ్యాటరీల పైన కూడా సందేహాలు ఉన్నాయన్నారు. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగిందని వెల్లడించారు.

2లో..

జగన్‌ను మించిన దగాకోరు

## ఈ దేశంలో లేరు

- ఆ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులకు వారి ఉదాసీనతే కారణం
- గత ఐదేళ్లలో జగన్ ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా జరిపిన ఆధారాలు లేవు
- హెూంమంత్రి వంగలపూడి అనిత



మన గళం, విజయనగరం : విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఈరోజు (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు

2లో..



పాక్ సరిహద్దులో అపాచీ

## యుద్ధ హెలికాప్టర్లు

- అమెరికా నుండి ఈ నెలలో దిగుమతి కానున్న మూడు హెలికాప్టర్లు
- 2020లోనే ఆరు హెలికాప్టర్ల కొనుగోలుకు అమెరికాతో భారత్ ఒప్పందం

మన గళం, న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ అనంతరం సరిహద్దుల్లో రక్షణను మరింత బలోపేతం చేయాలని భారత్ నిర్ణయించింది. అమెరికా తయారీ ఆధునిక యుద్ధ హెలికాప్టర్లు అపాచీ ఈ నెలలో భారత్‌కు చేరనున్నాయి. మొదటి విడతగా ఈ నెలలో మూడు హెలికాప్టర్లు భారత్‌కు రానున్నాయి. మిగిలిన మూడు ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. మొత్తం ఆరు అపాచీల కోసం భారత్ 2020లోనే అమెరికాతో 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల

2లో..

భారత్‌లో ఐఫోన్ తయారీకి

## చైనా బ్రేక్?



- భారత్‌లోని ఐఫోన్ ప్లాంట్ల నుంచి చైనా ఉద్యోగులను వెనక్కి పంపుతున్న ఫాక్స్‌కాన్
- ఇప్పటికే 300 మందికి పైగా చైనా సిబ్బంది స్వదేశానికి వెళ్లినట్లు సమాచారం

మన గళం, న్యూఢిల్లీ : భారత్‌లో తయారీ రంగాన్ని భారీగా విస్తరించాలని ప్రణాళికలు రచిస్తున్న టెక్ దిగ్గజం యాపిల్‌కు అనూహ్య పరిణామం ఎదురైంది. యాపిల్ కోసం ఐఫోన్లను తయారుచేసే అతిపెద్ద భాగస్వామ్య సంస్థ ఫాక్స్‌కాన్, భారత్‌లోని తన ప్లాంట్ల నుంచి చైనాకు చెందిన ఉద్యోగులను వెనక్కి పంపించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ తయారీ భవిష్యత్తుపై

2 లో..

## అరెస్ట్ ఎప్పుడు చేస్తారు?

ప్రభుత్వానికి పేర్ని నాని సవాల్



మన గళం, మచిలీపట్నం : తన అరెస్ట్ గురించి కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో స్పందించారు. తనపై ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, అలాంటప్పుడు అరెస్ట్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దమ్ముంటే తనను అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వానికి ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు. గురువారం మచిలీపట్నంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. "గత నెల రోజులుగా నన్ను అరెస్ట్ చేస్తారని కొన్ని మీడియా

2లో..

కుటుంబంతో సహా జగన్‌ను

## కలిసిన వంశీ



- వరుస కేసులతో ఐదు నెలలుగా జైలులో ఉన్న వంశీ

మన గళం, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఈరోజు (గురువారం) భేటీ అయ్యారు. వరుస కేసులతో ఐదు నెలలుగా జైలులో ఉన్న వంశీ బెయిల్ రావడంతో నిన్ననే(బుధవారం) జైలు నుంచి విడుదలయ్యారు. ఈరోజు తమ అధినేత జగన్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. కుటుంబంతో కలిసి జగన్‌ను కలిశారు

2 లో..



ఆ భూముల జోలికొస్తే

## చూస్తూ ఊరుకోం

- నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

మన గళం, నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని

2 లో..

# జపాన్‌లో వరుస భూకంపాలు



తున్నారు. బుధవారం కూడా ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో మరో భారీ భూకంపం సంభవించింది. దీంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కాసేపటికే వాటిని ఉపసంహరించుకున్నారు. ఈ వరుస పరిణామాలతో అప్రమత్తమైన యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జపాన్ వాతావరణ సంస్థ అధికారి అయాటకా ఎబిటా ఈ వివరాలను ధృవీకరించారు. జూన్ 23న ఒక్కరోజే అత్యధికంగా 183 సార్లు ప్రకంపనలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. "నిరంతరం భూమి కదులుతున్నట్లే అనిపిస్తోంది, ఏం జరుగుతుందోనని భయంగా ఉంది" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. టొకారా దీవుల్లో జనాభా తక్కువగా ఉండటం ఒక్కటే ఊరటనిచ్చే అంశం. ఇక్కడ మొత్తం 12 దీవులు ఉండగా, ఏడింటిలో మాత్రమే సుమారు 700 మంది ప్రజలు నివసిస్తున్నారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్'పై ఉండటంతో జపాన్‌లో భూకంపాలు సర్వసాధారణం. ఇక్కడ ఏటా దాదాపు 1,500 ప్రకంపనలు నమోదవుతాయి. ఈ నేపథ్యంలో, సమీప భవిష్యత్తులో ఒక భారీ భూకంపాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జపాన్ ప్రభుత్వం ఇటీవలే దేశ ప్రజలను హెచ్చరించింది.

# భారత్‌లో ఐఫోన్ తయారీకి చైనా బ్రేక్?

ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ ఐఫోన్ ప్లాంట్లలో పనిచేస్తున్న చైనా ఉద్యోగులను తిరిగి తమ దేశానికి వెళ్ళిపోవాలని యాజమాన్యం ఆదేశించింది. గత రెండు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికే దాదాపు 300 మంది చైనా నిపుణులు భారత్‌ను విడిచి వెళ్లారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కేవలం సహాయక సిబ్బందిలో కొందరు మాత్రమే ఇక్కడ మిగిలి ఉన్నట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయం వెనుక కచ్చితమైన కారణం ఏమిటనేది ఫాక్స్‌కాన్ అధికారికంగా వెల్లడించలేదు. కానీ, తమ దేశంలోని కంపెనీలు టెక్నాలజీ, నైపుణ్యం కలిగిన కార్మికులను భారత్, వియత్నాం వంటి దేశాలకు తరలించడాన్ని నిరుత్సాహపరిచేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తయారీ కంపెనీలు చైనా నుంచి బయటకు తరలిపోకుండా అడ్డుకునే వ్యూహంలో ఇది భాగం కావచ్చని కథనాలు వస్తున్నాయి.

ప్రస్తుతం యాపిల్ ఏటా తయారు చేసే ఐఫోన్లలో సుమారు 15 శాతం (40 మిలియన్ యూనిట్లు) భారత్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. త్వరలో విడుదల కానున్న ఐఫోన్ 17 ఉత్పత్తిని భారత్‌లో భారీగా పెంచాలని యాపిల్ భావిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో చైనా నిపుణులు వెనుదిరగడం ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా సిబ్బందిని వెనక్కి పిలవడం వల్ల స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వడం, తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనా నుంచి బదిలీ చేసే ప్రక్రియ నెమ్మదించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. "ఈ నిర్ణయం వల్ల భారత్‌లో ఉత్పత్తి నాణ్యతపై ప్రభావం పడకపోవచ్చు, కానీ అసెంబ్లీ లైన్‌లో సామర్థ్యం కచ్చితంగా తగ్గుతుంది" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒకరు చెప్పినట్లు నివేదిక పేర్కొంది.

# పాక్ సరిహద్దులో అపాచీ యుద్ధ హెలికాప్టర్లు

కోట్లు) విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. వాస్తవానికి గత ఏడాది మార్చి నెలలోనే ఈ యుద్ధ హెలికాప్టర్ల డెలివరీ పూర్తి కావాల్సి ఉండగా, పలు లాజిస్టిక్ కారణాల వల్ల ఆలస్యమైంది. అపాచీ యుద్ధ హెలికాప్టర్ల ప్రత్యేకతల విషయానికి వస్తే.. డబుల్ టర్బైన్ ఇంజిన్ ఉన్న ఈ హెలికాప్టర్లు అధిక ఎత్తులో కూడా పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయి. క్షిపణులు, రాకెట్లు, గన్ వంటి శక్తివంతమైన ఆయుధ వ్యవస్థ ఇందులో ఉంటుంది. పగలు, రాత్రి ఆపరేషన్లలో కూడా సమర్థంగా పనిచేయగల సామర్థ్యం దీని సొంతం. రియల్ టైమ్ టార్గెట్ ట్రాకింగ్, హైవిజన్ నైట్ విజన్ టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఇది అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు శత్రు వాహనాలు, బంకర్లు, ట్యాంకులు వంటి వాటిని ధ్వంసం చేయగలదు.

## జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో లేరు

లేవన్నారు. గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం గమనార్హమన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జైలుకు తరలించారు.

# ఆ భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

మొదటి పేజీ తరువాయి

ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి



8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# కుటుంబంతో సహా జగన్‌ను కలిసిన వంశీ

వంశీ. ఈ సందర్భంగా జైలు జీవితం, తదితర పరిణామాలపై అధినేతతో వంశీ చర్చించినట్లు తెలుస్తోంది. కాగా.. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో ఈఏడాది ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత వరుసగా ఆయనపై కేసులో నమోదు అయ్యాయి. వంశీపై దాదాపు 11 కేసులు నమోదు అవగా.. 140



రోజుల పాటు జైలులో ఉన్నారు మాజీ ఎమ్మెల్యే. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడితో పాటు నకిలీ ఇళ్ల పట్టాలు, భూముల కబ్జా వంటి కేసులు ఆయనపై నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఐదు నెలల పాటు విజయవాడ జిల్లా జైలులోనే వంశీ ఉన్నారు. జైలులో ఉన్న సమయంలో చాలా సార్లు అనారోగ్యం బారిన పడ్డారు వంశీ. శ్వాసకోస సంబంధిత సమస్యతో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఐదు నెలల పాటు జైలులో ఉన్న వంశీకి నెల క్రితం రెండు కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ పట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో వంశీపై ఉన్న అన్ని కేసుల్లోనూ బెయిల్ మంజూరు కావడంతో నిన్న మధ్యాహ్నం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఈరోజు సతీమణితో కలిసి వైసీపీ అధినేత జగన్‌ను మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కలిశారు.

# అరెస్ట్ ఎప్పుడు చేస్తారు?

మొదటి పేజీ తరువాయి

సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. నేను పారిపోతాననే ఉద్దేశంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. కానీ నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది కేవలం పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారమని, వారి సునకానందం కోసమే ఇలాంటి రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) తన అరెస్ట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని పేర్ని నాని ఆరోపించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్రపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతుంటే రాని ఆనందం, నన్ను అరెస్ట్ చేస్తే మంత్రి కొల్లు రవీంద్ర కళ్లలో కనిపిస్తుందట. ఇంతకంటే శాడిజం ఉంటుందా?" అని నాని ప్రశ్నించారు. ఒకవేళ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, తాను చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో పోరాడి, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వైఎస్ జగన్ జెండాను మోస్తానని అన్నారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, బందరులో ఇచ్చిన ప్రతి పట్టా రికార్డులు ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌తో పాటు అన్ని



సంబంధిత కార్యాలయాల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి

సాయంత్రం 6 గంటల తర్వాత జరిగిన పోలింగ్‌లో దాదాపు 50 లక్షలు ఓట్లు పోలయ్యాయని.. దీనిపై ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం పార్లమెంట్ ఎన్నికలలో ఈవీఎం ఓట్లు, వివి ప్లాట్లు కంపారిజన్ చేయమని కోరినట్లు తెలిపారు. కానీ వివి ప్యాట్‌ల కంపారిజన్ చేయమని ఈసీ తెగేసి చెప్పిందన్నారు. సీసీ టీవీ ఫుటేజ్ విడుదల చేయాలని అడిగితే నిరాకరించారన్నారు. ఈ వ్యవహారంలో పారదర్శకత లేదని... అందుకే బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. రాయచోటిలో ఓటర్ల సంఖ్య చాలా పెరిగిందని తెలిపారు. బీహార్ తరహాలో ఏపీలో కూడా స్పెషల్ ఇంటెన్సిపై రివిజన్ చేయాలని కోరామని.. దానికి ఈసీ ఒప్పుకుందన్నారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం 38వ పోలింగ్ బూత్‌లో అసెంబ్లీ, పార్లమెంట్‌కు బిన్నమైన పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. వచ్చే ఎన్నికలు బ్యాలెట్ విధానంలో జరగాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం అమల్లో ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే , బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు. తాము ఎన్డీఏలో లేమని.. ఇండియా కూటమిలో కూడా లేమని తెలిపారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల



మేరకు ఎన్నికల సంఘం ముందు తమ అనుమానాలను వివరించామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తారు

ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం క్లారిటీ...**

బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానేప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. రైతులను అన్నివిధాలా ఆదుకునే ప్రభుత్వం తమదని వెల్లడించారు. తమ ప్రభుత్వం



బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని స్పష్టం చేశారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు

# నల్లమల అడవుల్లోకి 3 నెలల పాటు ప్రవేశం నిషేధం.. ఎందుకంటే?







మనగలం : శ్రీశైలం : నాగార్జున సాగర్ శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యంలో నేటి నుంచి (జూలై 1వ తేదీ)నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు మానవ సంచారం నిషేధం అమలు కానుంది. పులుల సమాగానికి అడవిలో మనిషి కదలికలు అడ్డంకిగా ఉంటాయన్న శాస్త్రీయ నిరూపణతో మూడు నెలల పాటు నల్లమల అభయారణ్యంలో.. నల్లమల అడవుల్లోకి 3 నెలల పాటు ప్రవేశం నిషేధం.. ఎందుకంటే? నాగార్జున సాగర్ శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యంలో నేటి నుంచి (జూలై 1వ తేదీ)నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు మానవ సంచారం నిషేధం అమలు కానుంది. పులుల సమాగానికి అడవిలో మనిషి కదలికలు అడ్డంకిగా ఉంటాయన్న శాస్త్రీయ నిరూపణతో మూడు నెలల పాటు నల్లమల అభయారణ్యంలో పెద్దపులుల సంతానోత్పత్తి సమయం నేపథ్యంలో నాగార్జున సాగర్ శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యంలో నేటి నుంచి (జూలై 1వ తేదీ)నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు మానవ సంచారం నిషేధం అమలు కానుంది. పులుల సమాగానికి అడవిలో మనిషి కదలికలు అడ్డంకిగా ఉంటాయన్న శాస్త్రీయ నిరూపణతో మూడు నెలల పాటు నల్లమల అభయారణ్యంలో అన్ని రకాల మానవ కార్యకలాపాలకు విరామం ప్రకటించారు. దీన్ని %చీూ=% అధికారులు గత కొన్నేళ్లుగా పాటిస్తున్నారు. ఈ చర్యల్లో భాగంగా ఎకో–టూరిజం రిసార్ట్‌లు, అటవీ లోతట్టు ప్రాంతాల్లో ఉండే పుణ్యక్షేత్రాల దారులు మూసివేయనున్నారు. అటు ///నంద్యాల జిల్లా నల్లమల టైగర్ రిజర్వు అటవీ ప్రాంతంలోని సందర్శనీయ స్థలాలు, బైర్లుటివద్ద ఏకో టురిజం, దోర్నాల–శ్రీశైలం మధ్య అటవీ ప్రాంతంలో సఫారీ, నెక్కంటి రేంజ్ లోని ఇష్టకామేశ్వరి ఆలయం, ఎకో టూరిజాన్ని నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో సందర్శకులకు అనుమతి ఇవ్వమని స్పష్టం చేశారు. పులుల సమాగ సమయంలో ఆటవీ ప్రాంతాల్లో ఎవరూ సంచరించకూడదన్న నిర్ణయం చెంచుల జీవ నానికి ప్రశ్నార్థకంగా మారింది. నల్లమల అటవీ ప్రాంతంలో మనుగడ సాగించే చెంచులు తేనె, నన్నారి గడ్డలు, జిగురు వంటివి సేకరిస్తూ జీవనోపాధి పొందు తున్నారు. మానవ సంచారం నిషేధం అమలుకానుండ టంతో ఉపాధి దూరమవనుందనే ఆందోళనలో చెం చులు ఉన్నారు. ఇలాంటి తరుణంలో వారికి జీవనభృతి కల్పించాలని వారు కోరుతున్నారు. అటు పులుల ప్రవర్ధనానికి ప్రాముఖ్యత కల్పించినట్లే తమనూ అన్ని విధాలా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. నల్లమల అభయారణ్యంలో రాష్ట్ర పరిధిలో ప్రకాశం, కర్నూలు, గుంటూరు,నంద్యాల జిల్లాలున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 12 వేల చెంచు కుటుంబాలున్నాయి. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు భృతి కల్పించినట్లే తమను కూడా ఆర్థికంగా ఆదుకో వాలని చెంచులు కోరుతున్నారు

# క్రిస్టియన్ వింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం:



మన గళం, డోన్ : భారతీయ క్రైస్తవ దినోత్సవము గురువారం నాడు డోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది ఈ సందర్భంగా క్రీస్తు శిష్యుడు అయినటువంటి థామస్ ని జ్ఞాపకం చేసుకోవడం జరిగింది డోన్ పాత బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమాని వైఎస్ఆర్సిపి నాయకులు వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మాజీ మీట్ చైర్మన్ శ్రీరాములు, పోస్ట్ ప్రసాద్, కౌన్సిలర్ రమణ, చేతులమీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమం డోన్ వైయస్సార్ పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఆదాం ఆధ్వర్యంలో నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమానికి పాస్టర్ దేవసహాయం, జాన్సన్ బాబు, ప్రవీణ్ కుమార్, రాజు, పౌలు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన బంగారం ధర..

మనగళం : అమెరికా సుంకాలపై ఆందోళనల మధ్య ప్రపంచవ్యాప్తంగా భారీగా అమ్మకాల బంగారం ధరలు పెరిగాయి. బుధవారం రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 పెరిగి తులానికి రూ.99,170కి చేరుకుంది. వరుసగా రెండురోజుల్లో బంగారం ధర రూ.1,700 పెరిగింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.450 పెరిగి తులానికి రూ.98,600కి చేరుకుంది. ఇక వెండి ధరలు కిలోకు రూ.1,04,800 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. నువామా ప్రొఫెషనల్ క్లయింట్స్ గ్రూప్, ఎఫ్ఎక్స్ అండ్ కమోడిటీ హెడ్ అభిలాష్ కోయిక్రా మాట్లాడుతూ.. జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం ధరలు సానుకూలంగా మొదలయ్యాయన్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ తర్వాత భౌగోళిక రాజకీయ రిస్క్ ప్రీమియం తగ్గడం వల్ల జూన్ నెలలో ఇటీవల గరిష్ట స్థాయికి పడిపోయిందన్నారు. చైనా, టర్కీ నేతృత్వంలో జూన్‌లో కేంద్ర బ్యాంకులు 50 టన్నులకుపైగా బంగారాన్ని కొనుగోలు చేశాయని తెలిపారు. అదే సమయంలో యూరప్‌లో వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బంగారం ఈటీఎఫ్‌లలో కొత్త పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలపై ఆందోళన మధ్య డిమాండ్ కారణంగా బంగారం పెరిగిందని ధర పెరిగిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ చెప్పారు. ఇది బంగారం ధరలకు మరింత మద్దతు ఇచ్చిందన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం ఔన్సుకు స్వల్పంగా 3,342.44 పెరిగింది.

# రిజిస్టర్ కార్యాలయం తరలింపుకు వ్యతిరేకంగా వైస్సార్ సీపీ చేస్తున్న దీక్షలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు




మన గళం, డోన్ : తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయాన్ని శివారు ప్రాంతానికి తరలించి అధికార పార్టీ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వారి స్థలాలకు ధరలు పెంచుకునేందుకు ప్రజలకు ఎలాంటి భద్రత లేని చోటుకి రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించడం చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,రామాంజనేయులు, నాగమద్దయ్య,ఐద్వా నాయకురాలు షమీం బేగం ఆరోపించారు.గురువారం పట్టణంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలకు సిపిఎం పార్టీ నాయకులు దీక్షలో కూర్చుని న్యాయమైన వారి కోరికలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ప్రభుత్వానికి చెందిన వంక పోరంబోకు భూమిని రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి తమ పేర్లపై దొంగ దారిని ఎక్కించుకొని తమ భూమిని ఎదో దానం చేసినట్లు వ్యవహరిస్తూ న్యాయస్థానలను కూడా మోసం చేసేందుకు కూడా వెనుకాడని అధికార పార్టీ నాయకులు ఇక్కడ ఉన్నారని వారన్నారు. పట్టణంలో ఉన్న రిజిస్టర్ కార్యాలయాన్ని శివారు ప్రాంతాల్లోకి తరలించడం వల్ల ప్రజలకు, రైతులకు,మహిళలకు భద్రత లేకుండా పోతుందని రెవెన్యూ కార్యాలయం ఒకచోట రిజిస్టర్ కార్యాలయం మరోచోట ఉంటే రైతాంగానికి తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని వారన్నారు.రెవెన్యూ కార్యాలయం నుంచి ఏ ఒక్క చిన్న పత్రం కావాలన్నా పరుగో పరుగు అంటూ రెవెన్యూ కార్యాలయానికి రిజిస్టర్ కార్యాలయానికి పరిగెత్తే పరిస్థితి ఇక్కడ ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే తీసుకురావడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజాధనంతో లక్షల రూపాయలు మంజూరు చేసి నూతనంగా ప్రజలకు సౌకర్యవంతంగా(షాదీఖానా) దగ్గర రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అక్కడికి కాదని వారి సొంత ఆదాయాన్ని పెంచుకునేందుకు శివారు ప్రాంతాలకు తరలించడం ఏమిటని వారు ప్రశ్నించారు.మచ్చలేని నేతగా పేరొందిన ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఈ విధంగా ప్రజలకు వ్యతిరేకంగా రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించేందుకు మద్దతు పలికితే ప్రజలు రాబోవు కాలంలో తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని రిజిస్టర్ కార్యాలయం తరలింపును నిలుపుదల చేసి ప్రజలకు తమ కుటుంబం పై నమ్మకం నిలబెట్టుకునే విధంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించి తరలింపుకు అడుకొంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మహేంద్ర,నక్కి హరి, అశోక్, ఐద్వా నాయకురాలు సూర్య పద్మ, చాముండేశ్వరి, సులోచన,బీబీ, భూ లక్ష్మి లతో వైస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి కొత్త ఏఐ టూల్స్..!

మనగళం అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ టెక్నాలజీ ఇన్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ గూగుల్ విద్యా రంగానికి సంబంధించి పెద్ద మొత్తంలో కొత్త ఏఐ టూల్స్‌ని లాంచ్ చేసింది. జెమినీ ఇన్ క్లాస్ రూమ్ పేరుతో కొత్త సిరీస్‌ను పరిచయం చేసింది. ఇందులో 30కిపైగా కొత్త ఏఐ టూల్స్‌ని ఉపాధ్యాయుల కోసం రూపొందించింది. అంతే కాకుండా విద్యార్థుల కోసం జెమిని ఫర్ స్టూడెంట్స్ యాప్‌ను గూగుల్ విడుదల చేసింది. గూగుల్ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొన్న ప్రకారం.. ఈ ఏఐ టూల్స్ అన్నీ గూగుల్ వర్క్‌స్పేస్ ఫర్ ఎడ్యుకేషన్ యూజర్లకు పూర్తిగా ఉచితంగానే అందుబాటులో ఉంటాయి. గత ఏడాది గూగుల్ క్లాస్ రూమ్‌కి జెమినీ ఫీచర్స్‌ను చేర్చిన తర్వాత ఈ భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ టూల్స్ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ సహాయంతో పాఠ్య ప్రణాళికలు తయారు చేసుకోవచ్చు.

# నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన బిజెపి నాయకులు

మనగళండోన్ పట్టణం లోని కొండపేట ప్రాంతంలో ఈరోజు గురువారం సుపరిపాలన లోతోలి అడుగు కార్యక్రమం క్రింద నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచారంలో నంద్యాలపార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి బైరెడ్డి శబరి డోన్ కి విచ్చేశారు వారిని ఎస్సీ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది, డోన్ లో స్థానికంగా ఎన్నో సంవత్సరాల నుంచి కర్నూలు మరియు నంద్యాల రైల్వే గేటు ఉండటం వల్ల రైలు వచ్చిన ప్రతిసారి గేటు వేయడం తీయడం వల్ల హిందూ స్మశాన వాటికకు మరియు పాతపేటకు, అత్యవసర ఫైర్ ఇంజన్ రావడానికి ఎటువంటి అవకాశం లేదు ప్రజలు సతమతం అవుతున్నారని అని రైల్వే గేట్ల కింద అండర్ బ్రిడ్జి నిర్మించాలని వారికి కోరినాను, స్థానిక ప్రైవేట్ స్కూల్ నందు విపరీతమైన ఫీజులు మరియు బుక్కులు పేరుతో ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు, పేదవాడి కి చదువు దూరం చేయొద్దని బైరెడ్డి శబరి గారిని కోరడమైనది, నంద్యాల జిల్లా బైరెడ్డి శబరి స్థానికులంగా స్పందించారు.,



# రాష్ట్రంలో తొలిసారి డానిష్ ఫైబర్ టెక్నాలజీతో ఆర్ అండ్ బీ శాఖ వినూత్న ప్రయోగం

మన గళం,అమరావతి : గత ఐదేళ్లలో గుంతల %–% గోతులతో నరకప్రాయంగా మారిన రోడ్ల నుంచి.. కేవలం ఒక్క ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనూహ్య మార్పులు తీసుకురావడం జరిగింది. దేశంలోనే మెరుగైన రహదారుల కల్పనకు ఆర్ %డ% బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెరుగైన విధానాలను అవలంభిస్తున్నారు.. ఇప్పటికే ఆర్ %డ% బీ శాఖ గుంతల రోడ్ల పనులను సకాలంలో పూర్తి చేసి, ప్రజల మన్ననలు పొందడంలో విజయం సాధించింది.. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, సుస్థిరమైన, సుదీర్ఘకాలం పాటే నిలిచే రహదారులే లక్ష్యంగా డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీతో రేపు (జూలై 4 వ తేదీన) బనగానపల్లె నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టును ఆర్ %డ% బీ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు.. తద్వారా రహదారుల నిర్మాణం %–% అభివృద్ధిలో.. సరికొత్త విధానాలకు, వినూత్న ఆలోచనలకు, అధునాతన ఆవిష్కరణలకు ఆర్ %డ% బీ శాఖ శ్రీకారం చుట్టనుంది.. ఈ నెల 4 వ తేదీన రాష్ట్రంలోని తొలిసారిగా డానిష్ ఫైబర్ విధానం ద్వారా నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో ముదిగేడు %–% సంజామల మధ్య నిర్మించ తలపెట్టిన 2 వరుసల రహదారి – ఈ సరికొత్త ప్రయోగానికి వేదిక కానుంది.. ఈ కార్యక్రమం విజయవంతం అయితే.. రాష్ట్రంలో రహదారుల దశ తిరిగినట్లే. ప్రపంచ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ నేడు డానిష్ ఆస్ఫాల్ట్ రీ–ఇన్ఫోర్సింగ్ ఫైబర్ టెక్నాలజీ తో పైలట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించడం మన రాష్ట్రానికే గర్వకారణం,,,డెన్మార్క్ కు చెందిన ఈ ఆధునాతన టెక్నాలజీని.. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హీత్రో ఎయిర్‌పోర్ట్ (యుకె), దుబాయ్ మెట్రో,ఏ7 మోటార్‌వే (జర్మనీ) లాంటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే విజయవంతంగా ఉపయోగించారు... ఐబిక్యూ జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో విజయవంతంగా ఈ సాంకేతిక నిరూపించడమైంది.. ఈ టెక్నాలజీ ద్వారా అరమిడ్ మరియు పాలియోలెఫిన్ అనే అధిక బలం కలిగిన ఫైబర్లు ఆస్ఫాల్ట్ మిశ్రమంలో కలపబడతాయి. వీటి వల్ల సాధారణంగా రహదారులపై పడే గుంతలు – గోతులు, రోడ్లపై చీలికలు వంటి దీర్ఘకాలిక సమస్యలకు చెక్ పెట్టే అవకాశం ఉంది.. తారు రోడ్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన విధానం ఇది.. కొత్త మరియు పాత తారు రోడ్ల నిర్మాణంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది... ముఖ్యంగా ఈ టెక్నాలజీ ద్వారా తారు రోడ్లపై 100% గుంతలను నివారించవచ్చు. సాంప్రదాయ తారు కంటే ఈ ఫైబర్ కలిపి తారు చాలా బలంగా ఉంటుంది.. ముఖ్యంగా రోడ్లపై పగుళ్లు, చీలికలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకుని దీర్ఘకాలం పాటు పనిచేస్తోంది. అధిక వాహనాలతో నిరంతరాయంగా రద్దీగా ఉండే రోడ్లపై అధిక ఒత్తిడి పడకుండా ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది... ఈ టెక్నాలజీ ద్వారా రోడ్ల నాణ్యతా ప్రమాణాలు పెరిగడంతో పాటు, రహదారుల జీవితకాలం కూడా 50 % పైగా పెరగనుంది. ఈ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా రోడ్ల మరమ్మతులకు చెక్ పెడితే, నిరంతరాయంగా గతుకులు, గుంతలు లేని రహదారులపై సాఫీగా, వేగంగా ప్రయాణించే వెసులుబాటు వస్తోంది.. అది పరోక్షంగా ట్రాఫిక్ సమస్యలకు చాలా మేరకు తగ్గిస్తోంది. హెవీ లోడ్ లతో కూడిన రవాణా వాహనాలు రహదారులపై వెళుతున్న క్రమంలో సాధారణంగా ఆయా రోడ్లపై ఒకే ప్రాంతంలో ఒక్కసారిగా అధిక భారం పడి, అది అంతిమంగా రోడ్లు కుంగిపోవడం, గుంతలు పడి పాడైపోవడం, పగుళ్లు రావడం వంటి వాటికి దారితీస్తోంది.. కానీ అదే ఈ డానిష్ ఫైబర్ టెక్నాలజీ రోడ్లలో ఉన్న ఫైబర్... హెవీ లోడ్స్, కంటెనర్ల వంటి భారీ వాహనాల భారాన్ని అన్ని వైపుల నుంచి (త్రి డైమన్షనల్ గా) ఎదుర్కొవడం వల్ల రోడ్లపై ఆయా ప్రాంతాల్లో ఏక కాలంలో ఒకచోటే ఎక్కువ భారం పడకుండా ఈ టెక్నాలజీ అడ్డుకుంటుంది.. తద్వారా ఈ రోడ్లపై ఒత్తిడి తగ్గి, ఎక్కువ కాలం మన్నికకు కారణమవుతోంది.. ఈ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ప్రభుత్వాలపై మరమ్మతుల భారం తగ్గడం ద్వారా పరోక్షంగా మెయింటెనెన్స్ కూడా భారీగా తగ్గుతుంది.. కొత్త యంత్రాలు అవసరం లేకుండానే ఈ టెక్నాలజీ ఉపయోగించుకునే అవకాశం ఉండటం.. ఈ రోడ్లపై వాడే డానిష్ ఫైబర్ తిరిగి వినియోగించుకునే వీలు ఉన్న నేపథ్యంలో ఇది పర్యావరణ పరంగా చూసుకున్న చాలా అనుకూలమైనది.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల కల్పించాలనే ఆలోచనతో ఈ పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగింది.. ఈ పైలట్ ప్రాజెక్ట్ సక్సస్ అయితే.. భవిష్యత్తులో రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా రహదారులకు కూడా ఈ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా నిలవనుంది.. రాబోయే రోజుల్లో ఇది రాష్ట్రంలో రహదారుల నిర్మాణంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని చెప్పడంలో సందేహం లేదు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

అభివృద్ధినే ప్రజలు ఇష్టపడుతారు

'ఇదే కాళేశ్వరం ప్రాజెక్టు మరో దేశంలో నిర్మిస్తే ప్రజలు జేజేలు కొట్టేవారు. కానీ, ఇంతటి బహుళార్థక ప్రాజెక్టు ఇక్కడ నిర్మిస్తే, ఇక్కడ కూలేశ్వరం అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ మాటల్లో నిజమున్నది. అభివృద్ధి అనేది నిత్య నూతనం. ప్రభుత్వాలు మారుతుంటాయి. నాయకులూ మారుతారు. వ్యవస్థ శాశ్వతం కాబట్టి ప్రజలకు శాశ్వతకాలం ఉండే అభివృద్ధిని చూపించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వానికి పట్టం కడతారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే రవాణా రంగానికి సంబంధించిన రోడ్లు, హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, దవాఖానలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలతో పాటుగా ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్తు మొదలైనవి. ఆసియా ఖండంలోని దేశాలు చైనా, జపాన్, సింగపూర్‌లో జరిగిన అభివృద్ధి గురించి మనం గొప్పగా చెప్పుకొంటాం. ఆసియా ఖండంలోనే ఉన్న పాక్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ గురించి కూడా మాట్లాడుకుంటూ ఛీ ఛీ అంటుంటాం. ఎందుకు ఇలా అంటే చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. 143 కోట్ల జనాభా ఉన్న చైనా 17.79 లక్షల కోట్ల జీడీపీతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఇండియా జీడీపీ 3.57 లక్షల కోట్లు మాత్రమే. చైనాలో మౌలిక సదుపాయాలైన నిర్మాణ ప్రాజెక్టులు అనేకం ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడే విశాలమైన రోడ్లు, వంతెనలు, గంటకు 500 కిలోమీటర్ల వేగంతో నడిచే బుల్లెట్ రైళ్లు, ఆధునిక రీతిలో నిర్మించిన విమానాశ్రయాలు, పెద్ద పెద్ద ఓడరేవులతో ప్రపంచాన్ని శాసించే దిశగా చైనా పరుగులు పెడుతున్నది. మేడ్ ఇన్ చైనా ఉత్పత్తులతో గుండుసూది మొదలు ప్రపంచ జనావళికి అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులను చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నది. ఈ రోజు అమెరికాను శాసించే దిశగా చైనా ఉన్నది. కారణం 'నా దేశం.. నా దేశాభివృద్ధి..' అనే భావన అక్కడి ప్రజల్లో నాటుకొని ఉన్నది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అణుబాంబుల దాడుల్లో హిరోషిమా, నాగసాకి పట్టణాలు ధ్వంసమైనా నిలదొక్కుకొని ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో జపాన్ అగ్రభాగంలో ఉన్నది. జపాన్‌లో తయారవుతున్న సోని, పానాసోనిక్, తోషిభా, షార్ప్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు ప్రపంచం మొత్తం వాడుతున్నారు. కాసియో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు ఈ రోజుల్లో ఫ్యాషన్. కెనాన్ జిరాక్స్ మిషన్ లేని నగరం లేదు. ప్రజలు వాడే కెమెరాలు, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లలో ఎక్కువ భాగం జపాన్ ఉత్పత్తులే. ప్రజలు వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు బ్యాటరీలు, ఛార్జర్లు కూడా జపాన్ దేశం తయారు చేసినవే. కారణం నా దేశం నా దేశాభివృద్ధి. ఇక సింగపూర్ అభివృద్ధి అందరికీ తెలిసిందే. చిన్న దేశమైనా అక్కడి ప్రజల క్రమశిక్షణకు ప్రపంచ దేశాలే అబ్బురపడుతాయి. పైన చెప్పిన ఈ మూడు దేశాల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు. తమ దేశం గురించిన ఆలోచనలే చేస్తారు. అక్కడ కూడా ప్రభుత్వాలు మారినా ప్రజల ఆలోచనలు అభివృద్ధి వైపే ఉంటాయి. కాబట్టి కొత్త ప్రభుత్వాలు వచ్చి రావడంతోనే గత ప్రభుత్వాలు చేసిన పనులపై విచారణలు చేస్తూ, కమిటీలు వేస్తూ, కాలయాపన చేస్తూ కల్లబొల్లి మాటలు మాట్లాడవు. ఇక్కడ అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో హైదరాబాద్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు, రోడ్లు, వంతెనలు, ఐటీ హబ్స్, అండర్‌పాస్‌లు చూసి నగరంలోని అన్ని సీట్లలో బీఆర్‌ఎస్‌ను గెలిపించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పేరొందిన గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, కోకాపేటలోని ఆకాశ హర్మ్యాలు విదేశీ నగరాలకు తీసిపోవు. ఇక్కడున్న అనేక ఐటీ పార్కులు, షాపింగ్ సెంటర్లు, దవాఖానలు, పాఠశాలలు అన్నీ బీఆర్‌ఎస్ హయాంలో నిర్మితమైనవే. లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఈ ప్రాంతాల్లోనే పనిచేస్తున్నారు. బీఆర్‌ఎస్ హయాంలో వచ్చిన అనేక ఐటీ పరిశ్రమల్లో వేలమంది పనిచేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయి. ఇక గ్రామీణాభివృద్ధికి వస్తే బీఆర్‌ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జిల్లాల సంఖ్య పెరిగి పట్టణీకరణ విస్తృత స్థాయిలో పెరిగిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి విపరీతంగా పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అందనంత స్థాయిలో అభివృద్ధి చెందింది. భూముల ధరలు వంద శాతం పెరిగాయి. కారణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. తెలంగాణ ప్రజల బాగు చూడాలనేది కేసీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనలోనే ఆయన అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అమలుచేశారు. డబ్బులు లేవని ఆయనెప్పుడూ ప్రజల ముందు మొర పెట్టుకోలేదు. మాటల గారడీలో ప్రజలు ఇంకా ఏదో మహాద్భుతాన్ని ఊహించుకొని ప్రస్తుత ప్రభుత్వానికి ఓటేస్తే గత ఏడాదిన్నరగా ఒక్క పరిశ్రమ, ఒక్క శాశ్వతమైన ప్రాజెక్టు లేదు. తాత్కాలిక పథకాల కన్నా శాశ్వత పథకాలను ప్రజలు ఇష్టపడుతారు. నాటి కాంగ్రెస్, టీడీపీకి పూర్తి భిన్నంగా ఆలోచించి రూపొందించిన పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. ప్రజలు తాము ఏమి కోల్పోయామో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నాటి తెలంగాణను, నేటి తెలంగాణతో పోల్చి చూసుకుంటున్నారు.

# కర్నూలు రైల్వే స్టేషన్ , రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు





మన గళం,కర్నూలు క్రైం : ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.... అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐజి శ్రీ ఆకే రవి కృష్ణ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ కర్నూలు పోలీసులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా గారు కర్నూలు రైల్వేస్టేషన్ లో మీడియాతో మాట్లాడారు. కర్నూలు పోలీసులు , ఈగల్ టీ%శీ% , స్పెషల్ పార్టీ పోలీసులు , డాగ్స్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు రైల్వేస్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రం కు కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంతపూర్ %uశీ% యోగి నగరి రిషికేష్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 06597 ) జనరల్ బోగి నుండి ఎసి బోగిలను అన్నింటిని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటివి లభ్యం కాలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కు ఒక ట్రైన్ ను కేటాయించి తనిఖీలు చేయాలని ఆదేశాలున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్త పదార్థాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ఏర్పాటు చేశారని, ఈ నెంబర్‌కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం కర్నూల్ రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయంలో డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌తో పాటు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడే ఏకైక పార్టీ సీపీఐ.



మన గళం అవుకు : పేదల కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగ నాయుడు గురువారం అన్నారు. నాగాంజనేయులు అధ్యక్షతన నూతన సిపిఐ పార్టీ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి యన్.రంగనాయుడు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, సీనియర్ నాయకులు సంజీవులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం రంగ నాయుడు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు చరిత్ర కలిగి ఉన్నది, ఈ పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ , ప్రతి పేద కార్మికునికి, రైతుకు, అండదండగా నిలుస్తుందని అవుకు మండలంలో పట్టణ శాఖ ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.సుంకయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డలకు ఎప్పటికీ అండ దండ ఉంటుందని ఎవరికి భయపడవలసిన అవసరం లేదన్నారు. సంజీవులు మాట్లాడుతూ తన జీవితం అంత సిపిఐ పార్టీ కొరకు నిరంతరం పోరాడుతూ కష్టకాల సమయంలో కార్యకర్తలకు అండగా ఉండి వాళ్ళ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని కార్యకర్తలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా %ూ×ుఖజ% ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శ శివయ్య, సిపిఐ పార్టీ బనగానపల్లె మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, హుస్సేన్ , బండి వెంకటేష్ , రమేష్,సురేష్ , బాషా, శేఖర్, చిన్నమ్మ, పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు ప్రజా ఉన్నతాధికారులకు పట్టవా - మోడల్ స్కూల్ కు రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ధర్నా




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక మోడల్ స్కూల్ రహదారి పనులను వెంటనే చేపట్టాలని వ్యక్తి కదా ఏపీ మోడల్ స్కూల్ రోడ్డు లో గుంతలను పూడ్చి తక్షణమే రోడ్డును నిర్మాణం చేపట్టాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి, మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాషా మాట్లాడుతూ కోడుమూరు మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చాలా మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. స్కూలుకు వెళ్లే రహదారి చాలా అంటే చాలా గుంతలు, గుంతలు పడడంతో అక్కడికి వెళ్లేందుకు విద్యార్థిని- విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా అవస్థలు పడుతూ వెళ్తున్నారన్నారు. కొందరు విద్యార్థులు నడుచుకుంటూ స్కూల్ కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది పట్టణానికి చాలా దూరంలో ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థిని విద్యార్థులు రహదారి పరిస్థితి చూసి వారి చదువులు మధ్యలోనే ఆపేసి, తల్లిదండ్రులతో కలిసి వలసకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. కావున విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును తమరి దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఏపీ మోడల్ స్కూల్ రహదారిని పరిధిలోని ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు వీరేంద్ర, సమితి సభ్యులు బాల ఆంజనేయులు, సిద్దు, అశోక్, చరణ్, విద్యార్థులు స్థానిక విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి అయ్యప్పస్వామి ఆలయంలో ఏనుగుల శిల్ప నిర్మాణం


మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానికంగా భక్తులు సహకారంతో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం ఎంతో వైభవంగా రూపుదిద్దుకుంటుంది కళాకారులు ఎంతో అపురూపంగా ధర్మపురి ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి గురువారం ఆలయం చుట్టూ ప్రాకార నిర్మాణంలో భాగంగా దక్షిణం వైపున రాతిశిలలతో అశ్వాలు పద్మం శిల్ప నిర్మాణ పనులు చేపట్టారు ఆలయానికి శిల్పకళతో సాంప్రదాయ వైభవం అందించేందుకు ప్రత్యేక శిల్పకారులు పనిచేస్తున్నారు భవిష్యత్తులో ప్రజలకి అన్ని విధాలుగా ఉపయోగపడేటట్లు ఈ ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నామని ఆలయ కమిటీ వారు ఈ సందర్భంగా తెలియజేశారు



## రష్యాతో బిజినెస్ చేస్తే భారత్‌పై 500 శాతం ట్యాక్స్ విధిస్తాం..

మనగళం : రష్యాపై ఆమెరికా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ భారత్, చైనాలు పట్టించుకోలేదు. రష్యా నుంచి భారీ స్థాయిలో చమురును దిగుమతి చేసుకుంటున్నాయి. దీనిపై ఆమెరికా ఎప్పట్నుంచో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా రిపబ్లిక్ సెనెటర్ లిండ్సే గ్రాహం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్, చైనాలను హెచ్చరించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాతో వ్యాపార బంధాన్ని కొనసాగిస్తే భారత్, చైనాలపై 500 శాతం సుంకాలను విధిస్తామని అమెరికా హెచ్చరించింది. రష్యాపై ఆమెరికా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ భారత్, చైనాలు పట్టించుకోలేదు. రష్యా నుంచి భారీ స్థాయిలో చమురును దిగుమతి చేసుకుంటున్నాయి. దీనిపై ఆమెరికా ఎప్పట్నుంచో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా రిపబ్లిక్ సెనెటర్ లిండ్సే గ్రాహం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్, చైనాలను హెచ్చరించారు. రష్యా నుంచి భారత్, చైనాలు 70 శాతం మేర చమురును దిగుమతి చేసుకుంటున్నాయని, ఆయా దేశాలపై 500 శాతం మేర సుంకాలు విధిస్తామని గ్రాహం పేర్కొన్నారు. యూఎస్ సెనెట్‌లో దీనిపై బిల్లు తీసుకొస్తామని, దీనికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఓకే చెప్పారని వెల్లడించారు. ఈ బిల్లు నిజంగానే అమల్లోకి వస్తే భారత్, రష్యాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. మన దేశం నుంచి అమెరికాకు ఔషధ, వస్త్ర ఉత్పత్తులు భారీగా ఎగుమతి అవుతుంటాయి. ఈ బిల్లు గనుక ఆమోదం పొందితే ఆయా రంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. మరోవైపు భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదించిన డీల్‌ను భారత్ ఇంకా ఆమెదించలేదని, ఒకవేళ ఆమోదిస్తే ఇరు దేశాల ఉత్పత్తులపై చాలా తక్కువ పన్నులు మాత్రమే ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## ఉదయాన్నే ఈ నీటిని తాగండి



మనగళం తులసి ఆకులకు చాలా ప్రత్యేకత ఉంటుంది. వీటివల్ల ఆరోగ్యం బాగుంటుంది అంటారు ఆయుర్వేద నిపుణులు. తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అందుకే ఆరోగ్యానికి మేలు చేస్తుంది తులసి. ఈ ఆకులను రాత్రి మొత్తం నానబెట్టి ఉదయమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. తులసిలో అడాప్టోజెనిక్ గుణాలు ఉన్నాయి. అంటే శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి తులసి నీరు సహాయపడుతుంది. తులసీ నీటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. వేసవిలో తులసి నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటున్నాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగాలి అంటున్నారు నిపుణులు. ఇలా తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. అంతేకాదు శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో మేలు చేస్తుంది తులసి నీరు. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది.తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి.తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది.

## అతిగా చక్కెర తింటున్నారా..



మనగళం : చక్కెర అంటే ఇష్టపడని వారు ఉండరు. అయితే ఇది లిమిట్‌గా తింటే ఎలాంటి ప్రమాదం ఉండదు కానీ, అతిగా తింటే మాత్రం ముప్పు తప్పదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వైట్ షుగర్ అతిగా తీసుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంట. అందువలన వైద్యులు వైట్ షుగర్‌కు చాలా దూరంగా ఉండాలని చెప్పుకొస్తుంటారు. కాగా, అతిగా షుగర్ తినడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. దీని వలన కలిగే ఇబ్బందులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.అధికంగా వైట్ షుగర్ తీసుకోవడం వలన అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోందంట. దీని వలన మన మెదడులోని డొపమైన్ విడుదలకు కారణం అవుతోంది. దీంతో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట.చక్కెర లివర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. వైట్ షుగర్ అధికంగా తీసుకోవడం వలన లివర్ ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది అంటున్నారు వైద్యులు. అధిక చక్కెర వలన గుండె జబ్బులు పెరుగుతాయి. ఎక్కువగా షుగర్ తీసుకోవడం వలన రక్తప్రసరణలో ఇన్సులిన్ ప్రభావం చెందుతుంది. ఇది అర్టెరీ బ్లాక్కి దారితీసి, కొన్ని సమయాల్లో గుండె పోటు కూడా రావచ్చును. కొన్నిసార్లు మీ గుండె వేగంగా కొట్టుకున్నట్లు అనిపిస్తుంది. దీనికి అధిక చక్కెర కూడా కారణం కావచ్చు. అందువలన ఈ లక్షణం కనిపిస్తే నెగ్లెట్ చేయొద్దు.అధిక మోతాదులో షుగర్ తినేవారిలో స్కిన్ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అంటే త్వరగా వృద్ధాప్యం రావడం వంటివి కనిపిస్తాయి. రక్త సరఫరా లో ప్రోటీన్ శాతం కూడా ఎక్కువ అవుతుంది ఇది స్కిన్ కొల్లాజెన్ ఉత్పత్తి పై ప్రభావం చూపుతుంది. ఇది చర్మం రంగులో మార్పు కనిపించేలా చేస్తుంది. ఈ లక్షణం కనిపించినా చక్కెరకు దూరంగా ఉండాలి. వైట్ షుగర్ తినడం వలన త్వరగా బరువు పెరుగుతారు. ఇది అధిక బరువు, కొన్ని సార్లు ఊబకాయానికి కూడా దారి తీయవచ్చును.మీరు బరువు పెరుగుతున్నట్లు అనిపించినా చక్కెరను అధికంగా తీసుకోకూడదు.

# ఉప్పు ఎక్కువగా తీసుకుంటే మరణమే?

మనగళం : ఉప్పు షడ్రుచులలో ఒకటి. మనుషులు ఎలాంటి ఆహారం తీసుకున్నా.. అందులో లవణం లేకపోతే రుచి ఉండదు. ఉప్పు రుచిని మాత్రమే కాకుండా శరీరాన్ని అదుపులో ఉంచడానికి ఉపయోగపడుతుంది. కండరాల సంకోచం, నరాల పనితీరులో ఉపయోగపడుతుంది. ఆహారంలో ఉప్పు అవసరమైనంత వాడితేనే ఆరోగ్యంగా ఉంటారు. లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఉప్పును తక్కువగా తీసుకుంటే నీరసంగా ఉంటుంది. అయితే ఎక్కువగా తీసుకున్నా గుండె సంబంధిత వ్యాధులు వస్తాయి. ఆహార పదార్థాల్లో రుచికోసం ఉప్పు వాడకం బాగా పెరిగిపోయింది. దీంతో ప్రతీ ఏడాది 18.9 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ఔశీతీశ్రీ‌ఎ ఎముశ్రీష్ట్ర రాతీస్త్రుఅఱయ్‌అశీ (ఔనూ) తెలిపింది. అయితే ఎంత మోతాదులో ఉప్పు తీసుకోవాలి? ఆహారంలో ఉప్పు ఎక్కువగా తినేవారికి గుండె జబ్బులు త్వరగా వస్తాయి. అధిక రక్త పోటు నుంచి మూత్రపిండాల వ్యాధి, ఎముకల నష్టం, అధిక దాహం వంటి సమస్యలు వస్తాయి. ఉప్పులో సోడియం అధికంగా ఉంటుంది. దీంతో బీపీ ఎక్కువై గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉంది. ఒక్కోసారి గుండు ప్రమాదం తీవ్రమై చనిపోయే ప్రమాదం కూడా ఉంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో మూత్ర పిండాలపై కూడా ప్రభావం ఉంటుంది.అయితే ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం 18.9 లక్షల మంది మరణిస్తున్నట్లు డబ్ల్యూ హెచ్ వో తెలిపింది. ప్రస్తుతం టేస్ట్ కోసం ఎక్కువగా ఉప్పును వినియోగిస్తున్నారట. అంతేకాకుండా ఫ్రైడ్ ఫుడ్, జింక్ ఫుడ్ లల్లో ఉప్పు



మలినంగా మారి శరీరానికి హాని కలిగిస్తుందని తెలిపారు. ప్రాసెస్ చేసిన ఆహారంలో ఎక్కువగా ఉప్పు వినియోగమై శరీరానికి హానిని కలిగిస్తుందన్నారు. అంతేకాకుండా కూరల్లో ఉప్పు తక్కువైనప్పుడు పచ్చి ఉప్పువేయడం ప్రమాదమేనని హెచ్చరిస్తున్నారు.

# రెగ్యులర్ డేట్ కంటే ముందే పీరియడ్స్ రావాలా ?

మనగళం : ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటే.. మనిషికి అనారోగ్యాలు దరిచేరవు. ఒత్తిడి, ఆందోళనతో పాటు మారిన ఆహారపు అలవాట్లు కూడా స్త్రీలలో రుతుక్రమం ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణాలు. ఒత్తిడి పెరిగితే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఇది రుతుక్రమ చక్రం మార్పుకు కారణమవుతుంది. హార్మోన్ అసమతుల్యత వల్ల పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. మితిమీరిన వ్యాయామాలు కూడా ఒక రీజన్ కావొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అంతేకాదు.. థైరాయిడ్, అధిక బరువు ఉన్నవారిలోనూ హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ కామన్ గా ఉంటుంది. %ూజుూ% సమస్య ఉన్నవారు కూడా సమయానికి పీరియడ్స్ రాక ఇబ్బంది పడుతుంటారు. మీరు అనుకున్న డేట్ కంటే పీరియడ్స్ ముందుగా రావడానికి మందులు మింగే కంటే.. ఇంట్లోనే కొన్ని ఆహారాలను తినడం మేలు. అవేంటో చూద్దాం.అందరి వంటింట్లో ఉండే ఆహార పదార్థం వాము. దీనిని బెల్లంతో కలిపి తింటే.. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి తీవ్రత తగ్గుతుంది. రోజూ ఉదయాన్నే.. ఒక గ్లాసు నీటిలో టీ స్పూన్ వాము, టీ స్పూన్ బెల్లం తురుమును వేసి మరిగించాలి. కాస్త గోరువెచ్చగా చల్లారిన తర్వాత తాగాలి. ఇలా క్రమం తప్పకుండా తాగితే పీరియడ్స్ రెగ్యులర్ అయ్యే ఛాన్స్ ఉంది. వంటింట్లోనే ఉండే మరో దినుసు.. ధనియాలు. ధనియాలు కూడా పీరియడ్స్ త్వరగా రావడానికి సహాయపడుతాయి. 2 కప్పుల నీటిలో ఒక టీ స్పూన్ ధనియాలను వేసి.. చిన్న మంటపై మరిగించాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి గోరువెచ్చగా చల్లారాక తాగాలి. దీనిని రోజుకు 3 సార్లు తాగితే రుతుక్రమం త్వరగా వస్తుంది.దానిమ్మను ఎక్కువగా



తిన్నా, దానిమ్మ జ్యూస్ తాగినా రెగ్యులర్ గా పీరియడ్స్ వచ్చే అవకాశాలున్నాయి. 10-15 రోజులపాటు ఇలా చేస్తే.. నెలసరి త్వరగా వస్తుంది. పీరియడ్స్ అనగానే ముందుగా గుర్తొచ్చేది బొప్పాయి. బొప్పాయిలో కెరోటిన్, ఈస్ట్రోజన్ హార్మోన్లను పెంచే గుణం ఉంటుంది. అందుకే రోజూ బొప్పాయి తింటే.. రుతుక్రమం రెగ్యులర్ అవుతుంది. రోజుకు 2 సార్లు తిన్నా, బొప్పాయి జ్యూస్ తాగినా పీరియడ్స్ రెగ్యులర్ అవుతాయి.

## మష్రూమ్ కాఫీతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు..



మనగళం : టీ ప్రియుల మాదిరిగానే భారతదేశంలో కాఫీ ప్రియులకు కొదవలేదు. ఆఫీసులో పని చేస్తున్నప్పుడు బద్ధకాన్ని తరిమికొట్టాలనుకుంటున్నా లేదా తాజాగా రోజును ప్రారంభించాలన్నా ముందుగా ఒక కప్పు కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కాఫీ అనేక కలయికలతో ఉన్నప్పటికీ, వాటిలో అమెరికన్ కాఫీ, ఎస్ప్రెస్సో, డబుల్ షాట్ ఎస్ప్రెస్సో, లాట్టే, మాక్ కాటో, ఫ్రాప్పే, మోచా బాగా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుతం మనం మష్రూమ్ కాఫీ గురించి మాట్లాడబోతున్నాం. అవును మీరు ఎప్పుడైనా మష్రూమ్ కాఫీ తాగారా ? ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మరి ఆ కాఫీ ఎలా తయారు చేసుకోవాలి, ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మష్రూమ్ కాఫీ 1930, 1940 లలో కాఫీ ప్రియులకు అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ కాఫీని ఔషధంగా ఉపయోగించారు. ఇది శక్తిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు తెలిపారు. లయన్స్ మేన్, రిషి, చాగా, కార్డిసెప్స్ వంటి పుట్టగొడుగులను సాధారణంగా మష్రూమ్ కాఫీ కోసం ఉపయోగిస్తారు. వాటిని ఎండబెట్టి పొడి రూపంలో తయారు చేస్తారు. మష్రూమ్ కాఫీ చేయడానికి, వేడినీరు, ఇన్‌స్టంట్ కాఫీ, మష్రూమ్ పౌడర్ తీసుకోవడమే కాకుండా, మీరు రుచికి అనుగుణంగా పాలు, స్వీటెనర్ కూడా తీసుకోవచ్చు. ముందుగా మీ అవసరానికి అనుగుణంగా కాఫీని తయారు చేసి, ఆపై వంట చేసేటప్పుడు దానికి పుట్టగొడుగుల పొడిని జోడించండి. బాగా కలిపిన తర్వాత మీరు స్వీటెనర్‌ను జోడించవచ్చు. ఈ విధంగా మీ మష్రూమ్ కాఫీ సిద్ధంగా ఉంటుంది. ఇది చిన్న పరిమాణంలో ప్రారంభించవచ్చు. మష్రూమ్ కాఫీలో మంచి మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రభావవంతంగా ఉంటాయి. పుట్టగొడుగులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అయితే ఇది పుట్టగొడుగుల నాణ్యత, దానిని తయారుచేసే ప్రక్రియ పై ఆధారపడి ఉంటుంది.

## బీర్ వల్ల ప్రమాదకరమైన వ్యాధులు



మనగళం : మీరు ప్రతిరోజూ బీర్ తాగితే జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే అది మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. ఈరోజుల్లో బీర్ ట్రెండ్ పెరిగిపోవడంతో దాని వల్ల ఎలాంటి హాని జరుగుతుందో తెలియక ప్రజలు దాని వైపు ఆకర్షితులవుతున్నారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.బీర్ మిమ్మల్ని కొంత సమయం పాటు ఒత్తిడి లేకుండా చేస్తుంది. కానీ దీర్ఘకాలంలో అది మీకు శారీరక, మానసిక వ్యాధులను కూడా ఇస్తుంది. మీరు కూడా బీర్‌కు బానిస అయితే దాని వల్ల కలిగే 5 తీవ్రమైన నష్టాలు ఇక్కడ తెలుసుకోండి. బీర్ లో చాలా కేలరీలు ఉంటాయి. దీన్ని రోజూ తీసుకుంటే చాలా కేలరీలు శరీరంలోకి చేరుతాయి. ఇందులో కార్బోహైడ్రేట్ అధిక పరిమాణంలో ఉంటుంది. ఇది బరువును పెంచుతుంది. ఇది కాకుండా, దీన్ని తాగడం వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. బీర్ కాలేయానికి కూడా హాని కలిగిస్తుంది. ఎక్కువ కాలం ఆల్కహాల్, బీర్ తాగడం వల్ల లివర్ వాపు, ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. దీనివల్ల కాలేయం కూడా దెబ్బతింటుంది. ఆల్కహాల్ బీర్ కూడా కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతుందని నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అనేక అధ్యయనాల్లో చూపింది. దీని వల్ల నోరు, కాలేయం, రొమ్ము మరియు గొంతు క్యాన్సర్ వస్తుంది. సెప్టెంబరు 2021లో న్యూట్రియెంట్స్ జర్నల్‌లో ప్రచురించబడిన మరొక అధ్యయనంలో ఆల్కహాల్ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ క్యాన్సర్‌ను కూడా పెంచుతుందని చెప్పబడింది.

# గుండెల్లో మంట దేనికి సంకేతం?

మనగళం : కొన్ని ఆరోగ్య సమస్యలు పెద్ద హానికరమైనవి కాకపోవచ్చు. కానీ వాటి లక్షణాలు మాత్రం ఏదో జరుగుతుందనే అనుమానాలు రేకెత్తిస్తాయి. ప్రాణహాని సంభవిస్తుందేమోననే భయాన్ని కలిగిస్తాయి.అలాంటి వాటిలో గుండెలో లేదా ఛాతీలో మంట ఒకటి. కానీ ఇది ఎసిడిటీవల్ల వచ్చే సాధారణ సమస్యగా నిపుణులు పేర్కొంటున్నారు. కొన్ని చిట్కాలతో తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అదెలాగో చూద్దాం. రాత్రిపూట పడుకున్నప్పుడు లేదా పొద్దున్న లేవగానే గుండెల్లో మంటగా అనిపించడం గుండె జబ్బు లక్షణం ఏమాత్రం కాదు. ఇది శరీరంలోని యాసిడ్ రిఫ్లెక్స్ వల్ల తలెత్తే సాధారణ సమస్య. జంక్ అండ్ స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం, ఆహారం పరిమితికి మించి తినడం, రాత్రిపూట ఆలస్యంగా తినడం, ఉదయం లేట్‌గా నిద్రలేవడం వంటి అలవాట్లతో ఈ సమస్య వస్తుంది. కాబట్టి జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో సరైన మార్పులు చేసుకోవడమే దీనికి చక్కటి పరిష్కారంగా వైద్య నిపుణులు చెప్తున్నారు. అయితే సమస్య తలెత్తినప్పుడు ఇంటిలో పాటించగలిగే కొన్ని రెమెడీస్ కూడా గుండెల్లో మంటను, ఎసిడిటీ సమస్యను తగ్గిస్తాయి. ఎసిడిటీవల్ల వచ్చే గుండెల్లో మంటను తగ్గించడంలో సోంపు వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది జీర్ణక్రియను



మెరుగుపరుస్తుంది. కడుపులో ఉబ్బరాన్ని, ఇబ్బందిని తొలగిస్తుంది. ఒక టీస్పూన్ సోంపును తీసుకొని ఒక గ్లాసు నీళ్లల్లో రాత్రిపూట నానబెట్టి పొద్దున్న పరిగడుపు తాగుతూ ఉంటే లివర్‌లో పేరుకుపోయే పైత్య రసాలు తొలగిపోతాయి. దీనివల్ల యాసిడ్ రిఫ్లెక్షన్స్ తగ్గి గుండెల్లో, ఛాతీలో మంట వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది. అధిక బరువు సమస్య కూడా దూరం అవుతుంది. పైత్య రసాలవల్ల తలెత్తే గుండె మంటలను తగ్గించడంలో అల్లం నీరు, నిమ్మకాయ అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణక్రియ సమస్యలను నివారిస్తాయి. ఎందుకంటే వీటిలో జింజెరోల్ ఎంజైమ్ ఉంటుంది. ఇది యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారించి, జీర్ణరసాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది.

## తొలి భారతీయ నటిగా రికార్డ్





మనగళం : బాలీవుడ్ ముద్దుగుమ్మ దీపికా పదుకొణే గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఓం శాంతి ఓం సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ తన మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బ్యాక్ టూ బ్యాక్ వరుస హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇటీవల వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్న ఈ భామ తెగ వార్తలలో నిలుస్తుంది. ఆ మధ్య సందీప్ రెడ్డి వంగా, దీపికా మధ్య చిన్న పాటి కోల్డ్ వారే నడిచింది. స్పిరిట్ కోసం దీపికాని సందీప్ సంప్రదించగా, ఆమె పలు కారణాలతో తప్పుకుంది. అయితే అల్లు అర్జున్-అట్లీ సినిమాకి మాత్రం దీపికానే కథానాయికగా ఎంపికైంది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకూ తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి దీపికా పదుకొణె అరుదైన గౌరవం పొందారు. ఆమెకు "హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు" లభించింది. మోషన్ పిక్చక్ క్యాటగిరీలో హాలీవుడ్ ఛాంబర్ దీపికాని ఎంపిక చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హాలీవుడ్ బులేవార్డ్‌పై ఆమె పేరుతో త్వరలోనే ఒక స్టార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది చాలా అరుదైన అవకాశం. ప్రపంచవ్యాప్తంగా సినీ, సంగీత, టెలివిజన్, థియేటర్ రంగాల్లో ఎంతో ప్రతిష్ఠతో నిలిచే ఈ వాక్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చేరడం ఒక గొప్ప గౌరవం. దీపికా ఈ గుర్తింపును పొందిన మొదటి జెనరేషన్ ఇండియన్ నటీమణుల్లో ఒకరిగా నిలిచారు. దీపికా పదుకొణె ఇటీవల హాలీవుడ్ చిత్రాలు, అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్, మెటా గాలా వంటి ప్రముఖ ఈవెంట్లలో పాల్గొంటూ గ్లోబల్ ఆడియన్స్‌కి దగ్గరయ్యారు. ఆమె నటించిన హాలీవుడ్ మూవీ ద్వారా అక్కడి ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఇప్పటి వరకు షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ వంటి పాపులర్ ఇండియన్ నటులు కూడా ఈ జాబితాలో చేరలేదు. దీపికా ఇప్పుడు ఆ ఘనత సాధించడం అత్యంత గర్వకారణం. వచ్చే సంవత్సరంలో (2026లో) దీపికా పేరుతో ఏర్పాటు చేయబోయే వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ ప్రత్యేక కార్యక్రమానికి హాలీవుడ్ ప్రముఖులు, పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు, ప్రపంచ సినీ పరిశ్రమ నుంచి మరికొంత మంది ప్రముఖులు హాజరయ్యే అవకాశముంది.

## శూల వర్కవుట్ అయితే అదే ఆనందం

మనగళం : మ్యాచో స్టార్ గోపీచంద్ ఎన్నో ఏళ్లుగా ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. పట్టువదలని విక్రమార్కుడిలా విజయం కోసం ఇండస్ట్రీపై యుద్ధం చేస్తూనే ఉన్నాడు. మంచి మంచి కథలను ఎంచుకుంటున్నా కూడా ప్రేక్షకులు గోపీచంద్ కు హిట్ ఇవ్వలేకపోతున్నారు. అయినా కూడా ఈ హీరో ఎలాగైనా హిట్ కొట్టాలని స్టార్ డైరెక్టర్లు, బ్యానర్స్ లో వర్క్ చేస్తూనే ఉన్నాడు. ఇక అందులో భాగంగానే గోపీచంద్.. ఈమధ్యనే ఒక కొత్త సినిమాను ప్రకటించాడు. ఘాజీ, ఐబీ71 సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో గోపీచంద్ నటిస్తున్న చిత్రం గోపీచంద్ 33. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఈమధ్యనే పూజా కార్యక్రమాలను జరుపుకుంది. ఇక గోపీచంద్ పుట్టినరోజును పురస్కరించుకొని రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఒక యోధుడిగా గోపీచంద్ ఈ సినిమాలో కనిపించనున్నాడని తెలుస్తోంది. 7వ శతాబ్దంలో జరిగిన సంఘటనల ఆధారంగా గోపీచంద్ 33 తెరకెక్కుతోందని సమాచారం. ఇక తాజాగా ఈ సినిమా గురించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు శూల అనే టైటిల్ ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. శూల అనే ప్రత్యేకమైంది. అదొక ప్రదేశం పేరు. ఈ కథలో ఆ ప్రదేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉండడంతో, కథకు యాప్ట్ గా ఉంటుందని ఆ టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు సమాచారం. టైటిల్ కూడా కొత్తగా ఉండడంతో ఎక్కువ హైప్ వచ్చే అవకాశం కూడా ఉంది. ఇక త్వరలోనే ఈ టైటిల్ ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. టైటిల్, గోపీచంద్ లుక్ అంతా చాలా బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈసారైనా ఈ సినిమా గోపీచంద్ కు వర్క్ అవుట్ అయితే అదే ఆనందమని అభిమానులు చెప్పుకొస్తున్నారు.





## 'కింగ్‌డమ్' విజయం రాసిపెట్టుంది..!



మనగళం : అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' సినిమా కోసం సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జయాపజయాలకు అతీతమైన విజయ్ దేవరకొండ స్టార్‌డమ్.. మళ్లీరావా, జెర్సీ చిత్రాలతో ఆడియన్స్ మనసుల్ని కొల్లగొట్టిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వ ప్రతిభ.. ఈ రెండే ఈ సినిమా అంచనాలు పెరగడానికి కారణాలు. 'కింగ్‌డమ్' రిలీజ్ డేట్ విషయంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ అభిమానుల్ని ఓ విధంగా ఊరిస్తున్నారనాలి. ఇటీవల తన ఎక్స్(ట్విటర్) ఖాతాలో ఈ సినిమా గురించి ఓ పోస్ట్ పెట్టారాయన. "కింగ్‌డమ్'కు సంబంధించిన ఏ పోస్ట్ పెట్టినా మీ తీపి శాపాలు మాకు వస్తూనే ఉంటాయి. నన్ను నమ్మండి.. మా టీమ్ మీకు అద్భుతమైన అనుభవాన్ని ఇచ్చేందుకు అహరహం శ్రమిస్తున్నది. ఇటీవలే సినిమా చూశాను. మీకు గట్టిగా మాటిస్తున్నా. 'కింగ్‌డమ్' విజయం రాసిపెట్టుంది.. త్వరలో అదిరిపోయే రిలీజ్ డేట్, టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్లతో కలుద్దాం' అని ఆ పోస్ట్‌లో నాగవంశీ పేర్కొన్నారు. ఈ నెల చివరివారంలోగానీ, వచ్చే నెల తొలివారంలోగానీ ఈ సినిమా విడుదల కావొచ్చని ఫిల్మ్ వర్గాల అంచనా. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో భాగ్యశ్రీబోర్సే కథానాయిక. సితార ఎంటైర్టెన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని రూపొందించారు.

## 'ఈ నగరానికి ఏమైంది'లో బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్






మనగళం : 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ గా రాబోతున్న 'ఈఎన్ఈ రిపీట్' చిత్రంతో నందమూరి బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ తీసినవి మూడే చిత్రాలు. 'పెళ్లిచూపులు' కోసం మెగాఫోన్ చేతిలోకి తీసుకున్న తరుణ్ భాస్కర్ మొదటి సినిమాతోనే సక్సెస్ సాధించాడు. ఆ తర్వాత వచ్చిన 'ఈ నగరానికి ఏమైందీ' క్రేజీ ప్రాజెక్టే అయినా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఇక ఈ మధ్య వచ్చిన 'కీడా కోలా' అందరినీ నిరాశ పర్చింది. ఈ నేపథ్యంలో తనకు పేరు తెచ్చిపెట్టిన 'ఈ నగరానికి ఏమైందీ' కి సీక్వెల్ తెరకెక్కించే పనిలో పడ్డాడు తరుణ్ భాస్కర్. విశేషం ఏమంటే... 'ఈ నగరానికి ఏమైంది?' ఫస్ట్ రిలీజ్ కంటే రీ-రిలీజ్ లో మంచి ఆదరణ పొందింది. మొదట్లో ఆడకపోయినా... ఇది కల్ట్ మూవీస్ జాబితాలోకి చేరిపోయింది. దాంతో దాని సీక్వెల్ తో మరోసారి సక్సెస్ ట్రాక్ లోకి రావాలని తరుణ్ భాస్కర్ భావిస్తున్నాడు. ఇప్పుడీ సినిమా 'ఇఎన్ఈ రిపీట్' అనే టైటిల్ పెట్టారు. ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీని తరుణ్ భాస్కర్ ఇస్తున్నాడు. ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీం తో తిరిగి వస్తున్న ఈ సీక్వెల్ నోస్టాల్జియా ఫీలింగ్ ని కలిగిస్తుందని ఆయన చెబుతున్నారు. విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. విశేషం ఏమంటే... డి. సురేశ్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ మూవీలో నందమూరి బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నాడని తెలుస్తోంది. సహజంగా కుర్రకారు ఏ సినిమా అయినా థియేటర్లలో 'జై బాలయ్యా' అని అరవడం పరిపాటి అయ్యింది. ఇక బాలయ్య అతిథి పాత్రలో కనిపించే ఈ సినిమా విషయంలో వారెంత గొడవ చేస్తారో మరి.

## నిహారిక కొణిదెల నిర్మాణంలో సంగీత్ శోభన్ కొత్త చిత్రం


మనగళం : స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పతాకంపై నిహారిక కొణిదెల నిర్మిస్తున్న తాజా చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంగీత్‌శోభన్, నయన్‌సారిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మానసశర్మ దర్శకురాలు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ క్లాప్‌నివ్వగా, వశిష్ట కెమెరా స్విఛాన్ చేశారు. ఫాంటసీ, కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ నెల 15 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని నిర్మాత నిహారిక కొణిదెల తెలిపారు. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, అశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజు ఎదురోలు, సంగీతం: అనుదీప్‌దేవ్, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: మానసశర్మ, మహేష్ ఉప్పాల, నిర్మాత: నిహారిక కొణిదెల, దర్శకత్వం: మానసశర్మ.



# ఘనంగా సుమన్ టీవీ పదో వార్షికోత్సవ వేడుకలు









- ఉద్యోగులకు...అరుదైన బహుమతిని అందజేసిన ఎం.డి.దూది సుమన్
- కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర, పలువురు ప్రముఖుల హాజరు
-హిందీ, తమిళం, కన్నడ భాషల్లోనూ...భవిష్యత్తులో...ముందంజ

మన గళం,హైదరాబాద్ : డిజిటల్ మీడియా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న సుమన్ టీవీ, ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది. సంస్థ స్థాపించి,పదేళ్లు పూర్తిచేసుకున్న ఈ సంస్థ, తన పదవ వార్షికోత్సవాన్ని సామాన్యంగా కాక, ప్రత్యేకంగా, భావోద్వేగభరితంగా జరుపుకుంది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా, సంస్థలో ఐదు సంవత్సరాలు గా పని చేసిన 20 మంది ఉద్యోగులకు డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు బహుకరించడం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. సుమన్ టీవీ చైర్మన్ సుమన్ ప్రకటించిన ఈ నిర్ణయం, ఉద్యోగుల హృదయాలను గెలుచుకుంది. "మేము మానవ సంబంధాలను ముఖ్యం చేసుకుంటాం. మా ఉద్యోగుల సేవలకు ఇది కృతజ్ఞత గుర్తుగా.. వాళ్ల జీవితాల్లో ఒక మైలురాయి కావాలన్న మా ఆకాంక్ష" అంటూ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమాజం హర్షం వ్యక్తం చేస్తూ, ఇంత భారీ స్థాయిలో ఉద్యోగుల సంక్షేమానికి ముందడుగేసిన మొదటి డిజిటల్ మీడియా సంస్థగా సుమన్ టీవీని కొనియాడింది. ఉద్యోగుల కుటుంబ సభ్యులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "మాకు సొంతిల్లు కల అని ఉండేదే కానీ, నిజమవుతుందని అనుకోలేదు. సుమన్ మా జీవితం మార్చారు" అన్నారు. ప్రముఖ మీడియా వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు. "డిజిటల్ మీడియా చరిత్రలో ఇది ఒక సువర్ణ అధ్యాయమంటూ...ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇదే సందర్భంలో ఎం.డి.సుమన్ మాట్లాడుతూ అతి త్వరలో కన్నడ,తమిళ,హిందీ భాషల్లోనూ తమ సంస్థ డిజిటల్ సేవలందిస్తుందని ప్రకటించారు. ఒక సంస్థ ఉద్యోగులను ఎలా ఆదరిస్తే, వారు జీవితాంతం అంకితభావంతో పనిచేయగలరో సుమన్ టీవీ చూపించింది. ఇది కేవలం మీడియా విజయగాథ కాదు%ా% మానవతా విలువలకు అద్దం పట్టే ఒక చిరస్మరణీయ ఘటన.









Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310